తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జనవరి 17, 2026 | సంపుటి-2 సంచిక-28 పేజీలు-8
The Largest Readers Local Digital Daily

### జిల్లా పోలీస్ కార్యాలయంలో
# నో హెల్మెట్ నో ఎంట్రీ

- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
- నిబంధనలు అతిక్రమిస్తే ఫైన్‌తో పాటు లైసెన్స్ రద్దుకు చర్యలు
- ప్రతి ప్రాణం విలువైనది – రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు
- మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



2



# ఇంటింటా సంక్రాంతి

ముంగిళ్లలో సప్తవర్ణాల సంక్రాంతి ప్రతీకలు.. హరిదాసు కీర్తనలు.. డూడూ బసవన్నల నృత్యాలు.. ఇంటింటా మామిడితోరణాలు.. లోగిళ్లలో రంగవల్లులు.. ఎగిరిన గాలి పతంగులు.. పిండి వంటల ఘుమ ఘుమలు.. సంప్రదాయ వస్త్రధారణలు.. బంధుమిత్రుల కోలాహలం.. పాడి పంటల సిరి సంపదలు.. బొమ్మల కొలువులు.. వెరసి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గురువారం సంక్రాంతి, శుక్రవారం కనుమ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆనందం... ఆధ్యాత్మికం.. శాస్త్రీయతల మేళవింపుగా సంక్రాంతి పండుగ నూతన శోభను తెచ్చిపెట్టింది. పుణ్యక్షేత్రాలు, జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి..

- సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

## ఉమ్మడి మెదక్ జిల్లాలో అంబరాన్నంటిన సంబురాలు

- ముత్యాల ముగ్గులతో మురిసిన వాకిళ్లు
- డూడూ బసవన్నలు, హరిదాసుల సందడి
- సంక్రాంతి, కనుమ పండుగల ఆనందోత్సాహం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



3





4

## హామీల అమలులో
# కాంగ్రెస్ విఫలం

- రెండు ఎండ్లలో రేవంత్ సర్కార్ ప్రజలకు బాకీ
- ప్రజలను మోసం చేసి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డు కాంగ్రెస్ బాకీ కార్డ్ అంటూ కరపత్రాలను ప్రచురించి శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.

-నర్సాపూర్ (సిరి న్యూస్)

# కదిలిన యంత్రాంగం

- "రైతే లైన్ మెన్" అనే శీర్షికకు స్పందించిన అధికారులు
- సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన విద్యుత్ శాఖ అధికారులు



సిరి

రైతే లైన్ మెన్

- తెగిపోయిన విద్యుత్ తీగలను బిగిస్తున్న రైతు
- మూడు రోజులు కావస్తున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

5

11 Jan 2026 - Page 1
epaper.siridaily.com

ఈ నెల 11న సిరి డిజిటల్ దినపత్రికలో ప్రచురితమైన రైతే లైన్ మెన్ అనే కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి ఏఈ రామ్ మూర్తి కి షోకాస్ నోటీసులు జారీ చేశారు హనుమంతపూర్ పరిధిలో ఒక రైతు పొలంలో విద్యుత్ తీగలు తెగిపడి మూడు రోజులు గడుస్తున్న ఇది తీగలను తొలగించకపోవడంతో అధికారులకు రైతులు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో జనవరి 10న ఏఈ రామ్ మూర్తి సమక్షంలో ఒక రైతు విద్యుత్ స్తంభం ఎక్కి తీగలను బిగించాడు ఒక లైన్ మెన్ చేయాల్సిన పనిని రైతు చేయడంతో లైన్ మెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందని ఏదైనా ప్రమాదం జరుగుతే ఎలా అని విమర్శలు వచ్చాయి ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి షోకాస్ నోటీసులు జారీ చేశారు విద్యుత్ అధికారులు చేయాల్సిన పనిని మరొకరితో చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

- నర్సాపూర్, (సిరి న్యూస్)







# జిల్లా పోలీస్ కార్యాలయంలో
# నో హెల్మెట్ నో ఎంట్రీ

- ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
- నిబంధనలు అతిక్రమిస్తే ఫైన్‌తో పాటు లైసెన్స్ రద్దుకు చర్యలు
- ప్రతి ప్రాణం విలువైనది – రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు
- మెదక్ జిల్లా ఎస్పీ. డీవీ. శ్రీనివాస రావు

**మెదక్ సిరిన్యూస్ :** 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "నో హెల్మెట్ - నో ఎంట్రీ" కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి.వి శ్రీనివాస రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే సిబ్బంది, ప్రజలు హెల్మెట్ ధరించకుండా వస్తే కార్యాలయ ప్రాంగణంలోకి అనుమతి ఉండదని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు ద్విచక్ర వాహనాలపై వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు.ఈ నిబంధనను కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించకపోవడం,రాంగ్ రూట్‌లో వాహనం నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలు ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటి సారి పట్టుబడితే ఫైన్ విధిస్తామని, అదే తప్పిదాన్ని మరోసారి చేస్తే కేసును మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)కు రాసి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో అనవసరంగా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని నివారించాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన జీవితాన్ని రక్షించే ముఖ్యమైన భద్రతని ప్రజలు గుర్తించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించినప్పుడే అరైవ్ అలైవ్ లక్ష్యం సాకారం అవుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ సిబ్బందితో కలిసి నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి నా వంతు సహకారం అందిస్తానని దృఢ సంకల్పంగా ప్రమాణం చేస్తున్నాను అని రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఎసై లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై
# అరైవ్ అలైవ్ కార్యక్రమం

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, జనవరి 16(సిరిన్యూస్) :** అరైవ్ అలైవ్' నినాదం రక్షణాత్మకంగా డ్రైవ్ చేయడానికి ఉపయోగ పడుతుందని రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాల దిశగా ముందుకు పోతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,అరైవ్ అలైవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు ఎస్పీ మహేందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, రూరల్ సీ.ఐ జార్జ్‌తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ. అధికారులు ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు.అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణపై కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు ఉద్యోగులు పాటిస్తూ మరొకరికి ప్రచారం చేస్తూ స్ఫూర్తిగా నిలవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు. **అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ** అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు.ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు.








# ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మనోహరాబాద్, జనవరి 16. (సిరి న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులకు సూచించారు. గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల గదిని, పలు రికార్డులను, హాజరు పట్టిని పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యుల సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అన్ని రకాల పరీక్షలను మందులను నాణ్యతతో, ఉచితంగా అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముంగిళ్లలో సప్తవర్ణాల సంక్రాంతి ప్రతీకలు.. హరిదాసు కీర్తనలు.. డూడూ బసవన్నల నృత్యాలు.. ఇంటింటా మామిడితోరణాలు.. లోగిళ్లలో రంగవల్లులు.. ఎగిరిన గాలి పతంగులు.. పిండి వంటల ఘుమ ఘుమలు.. సంప్రదాయ వస్త్రధారణలు.. బంధుమిత్రుల కోలాహలం.. పాడి పంటల సిరి సంపదలు.. బొమ్మల కొలువులు.. వెరసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం సంక్రాంతి, శుక్రవారం కనుమ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆనందం... ఆధ్యాత్మికం.. శాస్త్రీయతల మేళవింపుగా సంక్రాంతి పండుగ నూతన శోభను తెచ్చిపెట్టింది. పుణ్యక్షేత్రాలు, జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి..



# ఇంటింటా సంక్రాంతి

## ముత్యాల ముగ్గులతో మురిసిన వాకిళ్లు

పండుగ మూడు రోజులూ వాకిళ్లన్నీ ముత్యాల ముగ్గులతో నిండిపోయాయి. మహిళలు తమ ప్రతిభతో రంగురంగుల ముగ్గులు వేసి వాకిళ్లకు వన్నె తెచ్చారు. వాకిళ్లన్నీ రంగవల్లులతో శోభాయమానంగా కన్పించాయి. డూడూ బసవన్నలు సందడి చేశాయి. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలతో ఘల్లుఘల్లుమనగా చిందులు తొక్కుతూ చేతుల్లో చిడతలు కొడుతూ తలపై ఉన్న రాగి అక్షయ పాత్ర కదలకుండా హరిదాసులు ప్రత్యక్షమయ్యారు. వారికి మహిళలు బియ్యం, పిండివంటలను దానం చేశారు. అదే విధంగా రైతులు తమ పాడి పశువులను శుభ్రం చేసి వాటికి కుంకుమలు చల్లి పూజలు చేశారు. చిన్నారులంతా గాలిపటాలతో సందడి చేశారు.



## అన్నదాతల పండుగగా కనుమ..

వ్యవసాయ ప్రధానమైన కనుమ పండుగ శుక్రవారం రైతులు వ్యవసాయ పనిముట్లు, పశువులకు పసుపు కుంకుమలతో అలంకరించి పూజలు చేశారు. పాడిపంటలను తెచ్చిపెట్టే పశువులను రైతులు నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు చేశారు. వ్యవసాయానికి వెన్నుగా నిలిచే పశువులకు ఈ రోజు ఎటువంటి పని లేకుండా విశ్రాంతి కల్పించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా అందరూ పతంగులు ఎగురవేసి ఆనందాన్ని పంచుకున్నారు.

- ఉమ్మడి మెదక్ జిల్లాలో అంబరాన్నంటిన సంబురాలు
- ముత్యాల ముగ్గులతో మురిసిన వాకిళ్లు
- డూడూ బసవన్నలు, హరిదాసుల సందడి
- సంక్రాంతి, కనుమ పండుగల ఆనందోత్సాహం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**సిరి న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :** తెనుగింటి ముంగిళ్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు, ఆకాశంలో ఎగిరిన గాలి పతంగులు, మైమరిపించిన హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, తెనుగింటి సంప్రదాయానికి ప్రతీకగా వస్త్రధారణలు, వండిన కొత్త చక్కెర పొంగలి, పరమాన్నం, నోరూరించే చకినాలు, బొబ్బట్లు, అప్పాలు, కారప్పూస, పులిహోరల ఘుమఘుమలు, బంధుమిత్రుల కోలాహలం, ఆలయాల్లో విశేష పూజలు, అర్చనలు.. వెరసి ఉమ్మడి జిల్లా అంతటా సంక్రాంతి సందడితో ఆనందం వెల్లివిరిసింది. ఆనందం, ఆధ్యాత్మికం, శాస్త్రీయత మేళవింపుగా సంక్రాంతి పండుగ నూతన శోభను తెచ్చిపెట్టింది. శైవ, వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు తమ ఇష్టదైవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించిడంతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమైంది.

సూర్యుడు మకర రాశిలోకి సంక్రమించడంతో సంక్రాంతి పండుగను ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ముందుగా వచ్చే భోగి పండుగను వైభవంగా నిర్వహించుకోగా, గురువారం సంక్రాంతి, శుక్రవారం కనుమ పండుగలను సంతోషాలతో జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వాడవాడలా పలు సంస్థలు నిర్వహించిన ముగ్గుల పోటీలు నూతన శోభను తెచ్చిపెట్టాయి. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా వైష్ణవాలయాల్లో గోదా రంగనాథుల కల్యాణం కమనీయంగా జరిగింది. బ్రహ్మీముహూర్తాన పవిత్ర స్నానాలు ఆచరించి, ఇండ్ల వాకిట్లలో సూర్య రథంతో రంగురంగుల రంగవల్లులను వేసి, ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. తమ తమ ఇష్ట దైవాలను దీపారాధనలతో పూజించారు. కుటుంబసభ్యులు తమ తమ బంధుమిత్రులతో కలిసి రుచికరమైన వంటకాలను ఆరగించి ఆనందోత్సాహాలతో గడిపారు. ఇండ్లలో బొమ్మల కొలువులు నిర్వహించి, ముత్తయిదువులు పేరంటాలలో వాయనాలను ఇచ్చిపుచ్చుకున్నారు. దేవతల పగటి కాలంగా చెప్పుకునే ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో సూర్య భగవానుడిని ఆరాధించి, లోకబాంధవుడి అనుగ్రహానికి పాత్రులయ్యారు.







కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్.. ఆరు గ్యారెంటీల కార్డు..



# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- రెండు ఎండ్లలో రేవంత్ సర్కార్ ప్రజలకు బాకీ
- ప్రజలను మోసం చేసి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 16 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికలలో సమయంలో ఆరు గ్యారంటిలను 100 రోజులలో అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చింది రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆరు గ్యారెంటీలు మర్చిపోయిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డు కాంగ్రెస్ బాకీ కార్డ్ అంటూ కరపత్రాలను ప్రచురించి శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రధాన వీధుల గుండా, వాణిజ్య దుకాణాలలో కాంగ్రెస్ బాకీ కార్డ్ చూపిస్తూ మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రచారం చేశారు ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ఇల్లు లేక ప్రజలు చాలామంది బాధపడుతున్నారు వారికోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో 500 డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేసింది 250 ఇల్లు పూర్తి చేస్తాం మరో 250 ఇండ్లు తుది దశలో ఉన్నాయి లబిదారులకు సంక్రాంతి పండుగ లోపు పంపిణీ చేయాలని ధర్నా చేసాం పంపించే చేయని యెడల పండగ తర్వాత డబుల్ బెడ్ రూమ్ స్వాధీనం చేసుకుంటామని అన్నారు . మహిళలకు నెలకు 2500 రూపాయలు 24 నెలల చొప్పున 62500, బాకీ ఉన్నారని, వృద్ధులకు బీడీ కార్మికులకు నెలకు 4000 వికలాంగులకు నెలకు 6000, ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం విద్యార్థినులకు ద్విచక్ర వాహనం స్కూటీ,ఫీజు రీయంబర్స్మెంట్ రైతు రుణమాఫీ, రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ ,ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12000, నిరుద్యోగ భృతి, విద్య భరోసా కార్డు కింద ఐదు లక్షల రూపాయలు, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ₹12,000 ఇస్తానని ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. వాహనదారులు పెండింగ్ చలానా వేసి వారి అకౌంట్లో నుండి క్రెడిట్ చేయాలని రేవంత్ రెడ్డి చెప్తున్నారు ఆరు గ్యారెంటీ లను 100 రోజులలో పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న 6 గ్యారంటీలను అమలు చేయలేరు కదా మీరు కూడా రెండు సంవత్సరాలు ప్రజలకు బాకీ ఉన్న మొత్తాన్ని వారి అకౌంట్లోకి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపి , బిక్షపతి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.














## తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు
# ప్రతీక సంక్రాంతి

- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రంగోలి, కైట్ ఫెస్టివల్



**పటాన్ చెరు , జనవరి 14, (సిరి న్యూస్):** తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పర్వదినం అని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రంగోలి, కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా పటాన్ చెరు కేంద్రంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం పట్ల ఎండీఆర్ ఫౌండేషన్ ను అభినందించారు. తన బాల్యంలో సంక్రాంతి వచ్చిందంటే పండగ ముందు, పండగ తర్వాత గాలిపటాలు ఎగుర వేస్తూ స్నేహితులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే వారమని, నేటి తరం సెల్ ఫోన్, సోషల్ మీడియా మాయలో పడి మన సంస్కృతి, సాంప్రదాయాలను మరిచి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని కాపాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పృథ్వీరాజ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకై సొంత డబ్బులతో
# బోర్లు వేయించిన నాయకుడు

- 5 బోర్లు, 7 లక్షల 50 వేల రూపాయలు
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు





**సదాశివపేట. జనవరి 16. (సిరి న్యూస్)** సదాశివ పేటలోని వారు నెంబర్ 2 శివపురి కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత నిధులతో 5 బోర్లు వేయించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శివపూరు కాలనీలోని ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందని, వేసవికాలంలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుందని, వార్డులోని ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బులతో 5 బోర్లు, 7 లక్షల 50 వేల రూపాయలతో వేయిస్తున్నానని, ఇక నుండి శివపూర్ కాలనీ ప్రజలు నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యంగా తన వార్డులోని సోదరీమణుల నీటి కష్టాలను తొలగించడానికై బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. వార్డులోని ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో బోర్లు వేయించడం చాలా సంతోషకరమన్నారు. ఇక నుండి మాకు నీటి సమస్య తొలగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మనీ, లాజర్, రాహుల్, అశోక్, మనయ్య, షేక్ పాషా, యాదగిరి, తీయర్, జీవన్, నరసింహ, జగతి, రాము, కృష్ణ, సంపత్, శేఖర్, సామెల్, చంద్రయ్య, యాదయ్య, అనిల్ గౌడ్, రాజు, వరుణ్, లక్ష్మయ్య, మల్లేశం గౌడ్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో ముగ్గుల పోటీ విజేతలకు
# బహుమతులు అందజేత

- ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





**అందోల్ జనవరి 16 ( సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పండగ , మరియు కనుమ సందర్భంగా పల్లె వెంకటరమణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై వారికి బహుమతులు అందజేశాడు. మొదటి బహుమతి , రెండవ బహుమతి, మూడవ బహుమతి, పట్టు చీరలు క్రాంతి కిరణ్ చేతుల మీదుగా అందజేశాడు. అంతేకాకుండా యువకులకు క్యారం బోర్డు పోటీలు నిర్వహించి వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, పట్లూరి శివశేఖర్, పల్లె వెంకటరమణ. గాజుల రవికుమార్, శంకర్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టివి నాగభూషణం, రామా గౌడ్, అర్జునయ్య, మాచర్ల విజయ్ కుమార్, చపల వెంకటేశం, సారా శ్రీధర్, బిర్లా శంకర్, ప్రదీప్ గౌడ్, విజయ్ కుమార్, హరి నారాయణ వర్మ, సుధాకర్ గౌడ్, సాయికుమార్, డాకూరి అశోక్, కాజా పాషా, గాజుల రవి, రఫిక్, గోరే, తుపాకుల రమేష్, అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.





# PNR క్రికెట్ టోర్నమెంట్ విజేత కమెండో లెవెల్ టీం

- విజేతకు 40 వేలు
- రన్నర్ కు 20 వేలు
- టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా అందజేత
- టోర్నమెంట్ నిర్వహించిన పబ్బతి రత్నాకర్ రెడ్డిని అభినందించిన నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట. జనవరి 16. (సిరి న్యూస్):** సదాశివపేట మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో పబ్బాతి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ఉత్కంఠభరితంగా ముగిసాయి.గురువారం టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో రైజింగ్ టైటాన్స్ వర్సెస్ కమెండో లెవెల్ జట్లు తలపడగా, ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠకు గురిచేసిన పోరులో 3 పరుగుల తేడాతో కమెండో లెవెల్ టీం విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో రెండు జట్లు పొట్టపోటీగా పోరాడి చివరి ఓవర్ వరకు ఉత్కంఠ కొనసాగింది. కీలక సమయంలో కమెండో లెవెల్ ఆటగాళ్లు సమన్వయంతో ఆడి విజయం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కమెండో లెవెల్ టీం విన్నర్ జట్టుకు రూ. 40,000 నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. అలాగే ఫైనల్లో పోరాడి రన్నర్ గా నిలిచిన రైజింగ్ టైటాన్స్ టీంకు రూ. 20,000 నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను నేర్పుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రన్నర్, విన్నర్ జట్లకు తలో పదివేల రూపాయలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన పబ్బాతి రత్నాకర్ రెడ్డిని నిర్మల జగ్గారెడ్డి అభినందించారు. సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్,బలరాం అనిత శ్రీనివాస్, ఇందూరి భారతమ్మ బాబు,తులసి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి ప్రభు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి,గ్రామ నాయకులు ప్రభు, సామెల్,సురేష్,చోటు,యువకులు,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించారు.

# గణితంలో ఆదుర్తి శ్రీవల్లికి పీహెచ్‌డీ



**పటాన్ చెరు, జనవరి 16, (సిరి న్యూస్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఆదుర్తి శ్రీవల్లి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'మైక్రోఫ్లూయిడ్ అప్లికేషన్ల కోసం మైక్రోఛానల్ లో విద్యుదయస్కాంత ప్రవాహం యొక్క గణిత నమూనా, విశ్లేషణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మోతాహర్ రెజా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన మైక్రోఛానళ్లలో సంక్లిష్ట ద్రవాల యొక్క విద్యుదయస్కాంత హైడ్రోడైనమిక్ ప్రవాహాలపై సైద్ధాంతిక అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ల్యాబ్-ఆన్-చిప్ సిస్టమ్ లు, లక్ష్య ఔషధ పంపిణీ వంటి అధునాతన మైక్రోఫ్లూయిడ్ వినియోగానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. డాక్టర్ శ్రీవల్లి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సాయిపేట్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్

- క్రీడాకారులకు బహుమతులు అందజేసిన గ్రామ సర్పంచ్ అల్లూరి సంతోష ఆంజనేయులు.

**వట్టిపల్లి జనవరి 16 (సిరిన్యూస్):** వట్టిపల్లి మండలంలోని సాయిపేట్ గ్రామంలో కార్చెల్ల సంగమేశ్వర్, నల్లవల్లి అడివప్ప, ఆలూరి వీరన్న, కాలాలి యాదగౌడ్ ఆధ్వర్యంలో విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభ చూపితే గ్రామానికి మంచి గుర్తింపు, పేరు, ప్రఖ్యాతులు వస్తాయి మరియు ముందతరం యువతకు దిశానిర్దేశం అవుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ ఆలూరి సంతోష ఆంజనేయులు క్రీడాకారులను అభినందించి టాస్ వేసి తొలి ఆటను సర్వీస్ చేసి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. మొత్తం 5 జట్లు పోటీకి ఎంటర్ అయ్యాయి. ప్రథమ బహుమతిగా రూ.6000, రెండవ బహుమతిగా రూ.4000 క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు, పెద్దలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# రన్నర్,విన్నర్లకు బహుమతులు



**హత్నూర, జనవరి 17,(సిరి న్యూస్) :** సంక్రాంతి సందర్భంగా 4 గ్రామాలు కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముగింపు శుక్రవారం జరుగగా మాధుర, పన్యాల్, నవాపేట్ , బడంపేట్ , గ్రామాలకు సంబంధించిన క్రికెట్ టీమ్స్ పాల్గొనగా అందులో విన్నర్ ప్రైస్ పన్యాల్ , రన్నర్ బహుమతి నవపేట్ అందుకోవడం జరిగింది. విన్నర్ కు 8000 , రన్నర్ కు 4000 నగదు బహుమతి పన్యాల్ సర్పంచ్ జిన్నారం వెంకన్న ఇవ్వగా . బెస్ట్ బౌలర్ గా , బెస్ట్ బ్యాట్స్మెన్ రెండు బహుమతులు మాధుర గ్రామానికి దక్కడం జరిగింది. టోర్నమెంట్ కు సంబంధించిన బహుమతులు కుమ్మరి బిక్షపతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాపేట్ సర్పంచ్ బుచ్చన్న , పన్యాల్ వెంకన్న , నాలుగు గ్రామాల సంబంధించిన ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంక్రాంతికి ఇంటింటికి గాలిపటాలు, క్యాలెండర్ల పంపిణీ

- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు





**అందోల్ జనవరి 16 (సిరి న్యూస్) :** "సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ప్రతి ఇంటింటికి గాలిపటాలు, క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. మీ ఇంట నిండు నూరేళ్లు సంతోషం వెల్లివిరియాలనీ పంటల పండగ సంక్రాంతి మీ జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు తెలియజేశాడు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని మోడల్ స్కూల్ లలో 6వ తరగతి లోను, 7వ, నుండి 10వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి జనవరి 28 నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. 2026.27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. 2026 దరఖాస్తులు స్వీకరించుట కు చివరి తేదీ వచ్చే నెల 28 తేదీ గా నిర్ణయించారు. దరఖాస్తు చేయుటకు బి.సి, ఎస్.టి, ఎస్.టి విద్యార్థులు 125 రూపాయల అప్లికేషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. ఓసి అభ్యర్థులు ఆయా తరగతులలో నమోదు కోసం 200 రూపాయల పరీక్ష ఫీజును చెల్లించాలి. 2026 ఏప్రిల్ మాసం లోగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల అనుమతి కోసం, హాల్ టికెట్లు విడుదల చేస్తారు. 2026 ఏప్రిల్ 19 న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# వాలీబాల్ టౌర్నమెంట్ విజేతగా ఇబ్రాహీం టీం



**అందోల్ జనవరి 16 (సిరిన్యూస్):** ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో పట్లోళ్ల వైద్య నాథ్ రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా ఇబ్రాహీం జట్టు విజేతగా నిలిచింది.ఫైనల్లో బత్తిని ప్రణయ్ మరియు ఇబ్రాహీం జట్టులు పాల్గొనగా హోరాహోరీగా సాగిన మ్యాచ్ లో ఇబ్రహీం టీం విజేతగా నిలువుగా రన్నారప్ గా బత్తిని శ్రవణ్ జట్టు నిలిచింది.మొదటగా గ్రామ వార్డు మెంబర్స్ ని సన్మానించారు. ఆ తర్వాత వాలీబాల్ టౌర్నమెంట్ ఆర్గనైజర్ ని మరియు అందరి క్రీడాకారులను ప్రోత్సహించి ముఖ్య పాత్ర పోషించి వాక్యాత కమ్మరి మహి కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సోషల్ వర్కర్ శ్రీదర్ రెడ్డిని బెస్ట్ క్రీడాకారులను సన్మానించారు. విశ్రాంత ఎంఈఓ పట్లోళ్ల వీరసంగప్ప,శంకర్,రవి,సాత్విక్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోడ్లోళ్ల కిష్టయ్య,గొల్ల నారాయణ,జోగినాథ్,వరప్రసాద్, మానయ్య, యువజన సంఘాల నాయకులు జగన్ గౌడ్,తుక్కపురం నవీన్,కోదండ శేఖర్,హాజరయ్యారు.ఈసందర్భంగా నిర్వాకులు పట్లోళ్ల రాజు కుమారుడు మాట్లాడుతూ యువకులు ఏ కార్యక్రమం చేసిన ఏ ఇబ్బంది ఉన్న తన వంతు సహకారం అందిస్తామని తెలుపుతూ ఆర్గనైజ ర్స్ వడ్ల విజయ్,కోదండ శేఖర్,బోయిని నర్సింహులు, గొల్ల శంకర్ కమ్మరి మహిని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## కొల్లూరి భరత్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం




**రామచంద్రాపురం:** భరత్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు, కార్యకర్తలు తెల్లాపూర్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు, ఆస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కొల్లూరి భరత్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నాయకులు, స్థానిక లీడర్లు, డబుల్ బెడ్రూమ్ సముదాయాల ప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరత్‌తో ఆయన అభిమానులు భారీ కేక్‌ను కట్ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించిన భరత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి చూపిన బాటలో నిస్వార్ధ రాజకీయాలు చేస్తూ, సమాజ సేవకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆస్క్ ఎడ్యుకేషన్ ఎల్లప్పుడూ సేవలు అందిస్తుందని, పేదల కడుపు నింపేందుకు బువ్వ బండి కొనసాగుతుందని అన్నారు. డబుల్ బెడ్రూమ్ కాలనీ వాసులకు ఎళ్ల వేళలా అంగడా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవ చేస్తానని అన్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

- **18 మంది అరెస్ట్**



**అమీన్ పూర్, జనవరి 16, (సిరిన్యూస్):** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని వాణి నగర్ కాలనీలో ప్లాట్ నెంబర్ 19 లో గల కాలి స్థలంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 సమయంలో కోడి పందాలు ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిర్వాహకుడు వాణి నగర్ కు చెందిన సత్యప్రసాద్ తో పాటు మరో 17 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 27 పందెం కోళ్ళు, 8410/-నగదు, 9 మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనపరచుకున్నట్లు తెలిపిన అమీన్ పూర్ సీఐ నరేష్ తెలిపారు. పందెం రాయుల్లతో పాటు 27 కోళ్లను పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.





## సీనియర్ అసిస్టెంట్ మృతి

**హత్నూర, జనవరి 16 (సిరి న్యూస్)** మండలంలోని కాసాల గ్రామానికి చెందిన మాధవ సంజీవరావు (55) తీవ్ర అనారోగ్యానికి గురై గురువారం రాత్రి మృతి చెందారు.మృతుడు వెల్దుర్తి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుండేవాడు.సెప్టెంబర్ 2020 రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా విఆర్వో వ్యవస్థను రద్దు చేయడానికి ముందు ఆయన విఆర్వో గా పని చేశారు.





## రెండవ రోజు కొనసాగుతున్న
# జాతర మహోత్సవం

- ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో

**తూప్రాన్ జనవరి16సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం జెజపట్నం ఇస్లాంపూర్ గ్రామంలో కొలిసి మొక్కితే కోరికలు తీర్చే శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి సీతా రామచంద్ర స్వామి దేవ స్థానంలో రెండవ రోజు జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు శుక్రవారం రోజు దేవస్థాన ప్రధాన పూజారి సలాక ఆత్రేయ శర్మమ గురు శుక్రవారాలు రెండవ రోజు జరిగినటువంటి కార్యక్ర మాల విశిష్టత గురించి తెలిపారు సంక్రాంతి పండగ రామప్ప గుట్ట జాతరగా భక్తుల నుండి పురాతన సాంప్రదాయాలతో కట్టుబాట్లతో ప్రతి సంవత్సరం పూజలు అందుకుంటున్న సతీ సమేత స్వామివారిలు స్వయంభుగా వెలసిన పురాతన శివాలయం శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి సీతారామచంద్ర స్వామి వారి దేవ స్థానంలో పండగ రోజు ఉదయం గణపతి పూజ పూర్ణ పుణ్యక్కవచనము అఖండ దీపారాధన మహా అన్యవాస పూర్వక రుద్రాభిషేకం ఉపాళయలలో అభిషేకాలు అర్చనలు నిర్వహించామని సాయంత్ర దేవాలయ ప్రాంగణం చుట్టూరా ఎడ్ల బండ్లు తిరిగే కార్యక్రమం వైభవ పీఠంగా నిర్వహించామని శుక్రవారం రోజు ఉదయం అభిషేకాలు దేవతామూర్తులకు బిల్వార్చన రుద్రాభిషేకం బస్మాభిషేకం విశిష్ట పూజా నవగ్రహ పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో మధ్యాహ్న



సమయంలో గోపాల కాలువలను సర్పంచ్ సంతోష్ రెడ్డి ప్రారంభించారు గ్రామస్తులు భక్తులు భారీ ఎత్తున నిర్వహించారని రేపు శనివారం రోజు రథోత్సవం కార్యక్రమం అనంతర పలు విశిష్ట పూజా కార్యక్రమాలతో సాయంత్రం జాతర మహోత్సవం ముగుస్తుందని గుడి ప్రధాన పూజారి ఆత్రేయ శర్మ ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి తెలిపారు.

## రామయంపేట అభివృద్ధిని పట్టించుకోని
# బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్..



**రామాయంపేట సిరిన్యూస్):** 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, రెండు సంవత్సరాలగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రామాయంపేట అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడంలేదని బీజేపీ నాయకులు విమర్శించారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అవినీతిపై ఎంపీ రఘునందన్ రావుకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పదవుల కోసం నాయకులు పార్టీలు మారుతున్నారు తప్ప రామాయంపేట అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న రామాయంపేట ను చిన్న మండలం గా మార్చి అభివృద్ధి కుంటుపరిచారని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే రోహిత్ రావు ఇచ్చిన హామీ మేరకు రామాయంపేట రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్ డిపో ఎందుకు తెలియదని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ ద్వారానే మున్సిపాలిటీకి అభివృద్ధి నిధులు వస్తున్నాయని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఎంపీ రఘునందన్ రావు సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు గారు రామాయంపేట మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ గారు సీనియర్ నాయకులు సిద్దిరాములు గారు అక్కన్నపేట్ సర్పంచ్ యాదగిరి గారు పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాజ్ గారు దళిత మోర్చా నిమ్మల స్వామి పట్టణ మహిళా మోర్చా లావణ్య గారు యువ మోర్చా కన్నయ్య కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

- మల్కాపూర్ సర్పంచ్ కట్టకింది నిర్మల వీరేశం గౌడ్..

**హత్నూర,జనవరి 16,(సిరి న్యూస్) :** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని మల్కాపూర్ సర్పంచ్ కట్టకింది నిర్మల వీరేశం గౌడ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ గారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.శుక్రవారం ముగింపు కార్యక్రమానికి డాక్టర్ కట్టకింద రాజు గౌడ్ గారుముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టకింది వీరేశం గౌడ్, కట్టకింది ప్రభాకర్ గౌడ్, టి జే యు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు



పటేల్ పోచ గౌడ్, పటేల్ సంతోష్ గౌడ్, పటేల్ ప్రసాద్ గౌడ్, పటేల్ అశోక్ గౌడ్, మొహమ్మద్ ఆజం, సయ్యద్ , అరవింద్ సయ్యద్ ముస్తాకు రాజేంద రూ , క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్




**పటాన్ చెరు, జనవరి 16, (సిరి న్యూస్):** పట్టణం లోని ఆల్విన్ కాలనీ మల్లన్న గుట్ట ప్రాంతంలో ఓపెన్ ప్లాట్ లలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకున్నట్లు పటాన్ చెరు సీ ఐ వినాయక్ రెడ్డి తెలిపారు. తేదీ 14 నాడు సాయంత్రం 7:00 గంటలకు పటాన్ చెరు ఆల్విన్ కాలని లోని మల్లన్న గుడి ఎదురుగా వున్న వరండా వద్దకు పటాన్ చెరు పోలీసులు అక్కడికి వెళ్లి చూస్తే ఆల్విన్ కాలనీ లో కొందరు వ్యక్తులు తరచుగా పేకాట ఆడుచున్నారు. నమ్మదగిన సమాచారము రాగా, పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ స్థలంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుచూ కనిపించారు. వారు పోలీసుల ను చూచి పారి పోవుటకు ప్రయత్నించగా, వెంటనే పోలీసు అప్రమత్తమై వారందరినీ అదుపులోకి తీసుకొన్నారు. మొత్తము 7 గురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకున్నారు. గడ్డం సుబ్బా రెడ్డి, బొంకూర్ బలరాజ్, మాదిరెడ్డిపల్లి కృష్ణారెడ్డి, పోచంపల్లి వినోద్, రామేశ్వరం ప్రియరాజు లు ఉన్నారు. వీరి వద్ద నుండి రూపాయలు 15280 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## నీటి సమస్యకు బోరు వేయించిన
# సీనియర్ నాయకుడు

- కోశికే రాజశేఖర్



**అందోల్ జనవరి 16 (సిరిన్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రెండోవ వార్డ్ లో నీటి సమస్య ఉందని తెలుసుకొని తన సొంతగా కోశికే రాజశేఖర్ బోర్ వేయించాడు. బోర్ వేసిన సందర్భంగా నీళ్లు పడ్డాయని ఆక్కడ ఉన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నీటి సమస్య తీర్చిన కొశికే రాజశేఖర్ కి అక్కడి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మన వార్డులో ఏ సమస్య ఉన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలు తీర్చగలనని రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చందూరి నాగరాజ్, డాకూరి రఘు, పిట్ల సంపత్, మంగళ కిరణ్, పిట్ల ప్రశాంత్, పిట్ల జగదీష్, శివయ్య, శ్రీను, సంగయ్య, భరత్, సంగప్ప, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.